ANDHRA BHOOMI
SECUNDERABAD. ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Dialy Published From The Capital

మంచి సూటింగులకు
మహిళలు చూస్తున్నారు
ప్రథమ ప్రాముఖ్యం
అనేక నమూనాలకు విచ్చేయండి:
ఎస్. హెచ్. దయాల్స్
తిలక్ రోడ్. హైదరాబాద్ ఆ.ప్ర
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

112646



సంపుటి : 12 సంచిక 196 * సికిందరాబాద్ 19—4—1972 బుధవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

విద్యుచ్ఛక్తి కొరతపై కె.యల్.రావుతో పార్లమెంటు రాష్ట్ర సభ్యుల చర్చలు

నైవేలీలో విద్యుదుత్పాదన హెచ్చింపే పరిష్కారమని కేంద్రమంత్రి సూచన

చక్కెరఫ్యాక్టరీలు తోడ్పడితే నిజామ్‌సాగరం కు మరమ్మతులు సాధ్యమని నరసారెడ్డి వివరణ

న్యూఢిలీ ఏప్రిల్ 18 (పి టి ఐ, యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్‌లో నానాటికీ క్షీణిస్తున్న విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి నిజామ్‌సాగర్ రిజర్వాయర్ మేటవేసి పోయిన స్థితిగురించి రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు నేడు కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె ఎల్. రావుతో చర్చలు జరిపారు.

రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ వి నరసారెడ్డి బొగ్గుశాఖ మంత్రి శ్రీ మా జి క్ రావు రాష్ట్ర పభుత్వ ఉన్నతాధికారులు కూడా ఈ చర్చలలో పాలొన్నారు

ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం రోజుకు 20 లక్షల యూనిట్లమేరకు విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడనుంది మరి 15రోజులలో ఈ కొరత మరో 10లక్షల యూనిట్ల మేరకు పెరుగుతుంది విద్యుత్సరఫరాపై రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే పెక్కు ఆంక్షలు విధించినది

1972-73 సంవత్సరంలో మెనూరు నుండి రోజుకు కొంత యూనిట్ల ప్రస్తుతపు విద్యుత్సరఫరా పొందవచ్చు అయితే 1972 అక్టోబరులో శ్రీశైలం రిజర్వాయర్ నిండేవరకు ఈ సరఫరాను పొడిగించాలని వినతి కోరినది కాని ప్రస్తుతానికి రోజూ నాలుగు లక్షల యూనిట్ల సరఫరా చేయడానికి మెనూరు అంగీకరించింది ఈనెల 11వ తేదీనుండి రోజుకు లక్ష యూనిట్ల చొప్పున తమిళనాడు సంవరా చేస్తున్నది కేరళలో మిగులుగా ఉన్న విద్యుచ్ఛక్తిని తమిళనాడుకు మళ్లించారు తమిళనాడులోని నైవేలి విద్యుత్ పథకం నిల్చుంది ఆ దోళనపల్ల విద్యుదుత్పాదన కుంటుపడినది

మాచ్‌ఖండ్ రిజర్వాయర్ నిండక పోవడమే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొంతకు కారణమని డాక్టర్ కె ఎల్ రావు తెలిపారు నైవేలి పాజెక్టులో విద్యుదుత్పాదన 100మెగావాట్లమేరకు పెంచినా ఆంధ్రప్రదేశ్ అవసరాలను కేరళ నుండి తీర్చవచ్చునని ఆయన అన్నారు "అంతకు మినహా మరోమార్గంలేదని" ఆయన స్పష్టం చేశారు

ఇక విద్యుచ్ఛక్తి కొరతను శాశ్వతంగా పరిష్కరించేమార్గాలను ప్రస్తావిస్తూ దిగువ శీలేరు, కొత్తగూడెం పాత్రకులను త్వరితమే పూర్తి చేయాలనిడాక్టర్ కె ఎల్ రావు సూచించారు నిధులు లేక ఈ రెండు పాత్రకులు కుంటుపడుతున్నాయని అయన అన్నారు రాష్ట్రప్రభుత్వం ఈ పాత్రకుల విషయంలో మందకొడిగా వ్యవహరించడం, ఇతర రాష్ట్రాల నుండి సరఫరాలపై ఆధారపడడం రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడడానికి కారణమని ఆయన వివరించారు

నిజామ్‌సాగర్ రిజర్వాయర్ నీటి నిలువ స్థాయిని పెంపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యుతతో ఉన్నదని రాష్ట్ర మంత్రి శ్రీ వి నరసారెడ్డి అన్నారు ఆ ప్రాంతంలోని లెండు చక్కెర ఫ్యాక్టరీలు, అభివృద్ధి నుండాన్ని ముందుగానే చెలించడానికి సమ్మతిస్తే నిర్మాణాన్ని ఈ సంవత్సరమే చేపటవచ్చునని ఆయన అన్నారు

వచ్చేవారం ఆ చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్యంతో చర్చలు జరపగలనని ఆయన అన్నారు

సింగూరు ప్రాజెక్టువిషయం పరిశీలనలో ఉన్నదనీ, కేంద్రం ద్రవ్యసహాయం చేసే పక్షంలో దానిని చేపట్టవచ్చునని ఆయన అన్నారు

కలపాక్కం అణుశక్తి కేంద్రం విద్యుత్ పంపిణీపై చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (యు.ఎన్ ఐ)

కలపాక్కం అణుశక్తి కేంద్రం నుండి తయారయ్యే విద్యుచ్ఛక్తిని తమిళనాడు, కేరళ మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లు పంచుకొనే విషయం పరిశీలించవలసి ఉన్నదని డాక్టర్ కె.ఎల్. రావు లోక్‌సభలో తెలిపారు

తమిళనాడు ప్రభుత్వంతో ఇదివరకే కొంతవరకు చర్చలు జరిగినప్పటికీ దాదాపు కొనసాగించవలసి ఉన్నదని మంత్రి అన్నారు.

మిజోరామ్ ఎన్నికలు ప్రశాంతంగా సమాప్తి

ఐజాల్ (మిజోరామ్), ఏప్రిల్ 18

మిజోరామ్ కేంద్ర పాలిత ప్రాంతపు శాసనసభకు 30మంది సభ్యులు, ఒకలోక్‌సభ సభ్యున్ని ఎన్నికకు పోలింగ్ నేడు ప్రశాంతంగా జరిగింది

ముఖ్యమంత్రి పరిపూర్ణ ఆరోగ్యం

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (పి. టి ఐ)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వి వి. నరసింహారావు పరిపూర్ణారోగ్యంతుడని ఆలిండియా మెడికల్ ఇనిస్టిట్యూట్ వైద్య నిపుణులు పరీక్షానంతరం నిర్ధారణ చేశారు.

ఇందిరాగాంధీతో చర్చలపట్ల నేపాల్ ప్రధాని సంతృప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 యు ఎన్ ఐ.

నేపాల్ భారతదేశాల మధ్య స్నేహ బంధాలు దృఢతర కాగలవనీ ఉభయ దేశాల మధ్య సహకారం సుహృద్భావం మరింతగా పెంపొందగలదనీ ఉభయ దేశాల ప్రధానులు దృఢవిశ్వాసం ప్రకటించారు

నేపాల్ ప్రధాని మంత్రి శ్రీ కిరీనిధి బిస్టా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సంభాషణలు జరపనవి అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీమతి గాంధీతో చర్చలపట్ల సంతృప్తి వ్యక్తపరచారు

చర్చలు గంటకు పైగా జరిగాయి

శ్రీమతి గాంధీకూడా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నేపాల్ మరింత పటిష్ఠం కావాలనీ అభివృద్ధి సుస్థిరత నెలకొనాలనీ ఇండియా ఆకాంక్షిస్తున్నదన్నారు

నేపాల్ ప్రజలకూ రాజు బీరేంద్రకు అమె శుభాకాంక్షలు తెలిపారు

నేపాల్ ప్రధాని గౌరీశంకర్ ప్రధాని శ్రీమతి గాంధీ నేటిరాత్రి విందు ఇవ్వనున్నారు అగర్తలా ప్రజలు పడిన దేశాలలో తమ పలుకుబడిని పెంచుకోడానికి చేస్తున్న పయత్నాలపట్ల శ్రీమతిగాంధీ ఈ సందర్భంలో తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరిచారు

నేపాల్ నుండి విద్యుచ్ఛక్తి కొనే అవకాశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (పి టి ఐ)

నేపాల్ నుండి భారీయుగనవిద్యుచ్ఛక్తి కొనుగోలు చేసుకొనే అవకాశాలున్నాయని ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి కిజనాథ్‌కొరీర్ నేడులోక్‌సభలో చెప్పారు

అయితే ఇంకా ఒప్పందం కుదరలేదని ఆయన చెప్పారు ఆ ఏర్పాటువల్ల ప్రధానంగా ఉత్తర ప్రదేశ్, బీహార్ హర్యానా సంబంధిత విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదని ఆయన అన్నారు

విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు సంబంధించిన ఇరవై పథకాలు నిర్ణీత కాలంలో పూర్తవాక ఖర్చు పథకాలకు మిగులుతాయి మరో పథకాన్ని సమాధానమినూ అయన ఒప్పారు

గంగా నదీ నీటి నిర్మాణ గోదావరి కృష్ణా కావేరి నదులను కలపడానికి సంబంధించిన పథకంపై అంతర్రాజ్యసమితి నివేదికలు రెండు నివేదిక జూలై నెలకల్లా సిద్ధం కాగలదని అశిస్తున్నట్టు అయన చెప్పారు కేవలం గోదావరి, కావేరినదులనేకలపాలనే ప్రతిపాదన లేదని అయన చెప్పారు

ఇనోయ్, హైఫాంగ్ నగరాలపై అమెరికన్ దాడుల నిలుపుదల?

సైగాన్ ఏప్రిల్ 18 (ఎ పి)

దక్షిణ వియత్నామ్‌లో దాడులనుతరలియత్నామ్ విరమిస్తుందేమో చూడడానికి హనోయ్ హైఫాంగ్ ప్రాంతాలపై అమెరికన్ విమానదాడుల నిలుపుదలకు ప్రెసిడెంట్ నిక్సన్ ఆదేశించారని యుక్కడ అమెరికన్ సైనిక వర్గాల వారు నేడు చెప్పారు

అయితే యీ వార్త నిరాధారమైనదని అమెరికా రక్షణ మంత్రి మెల్విన్ లియార్డ్ వాషింగన్‌లో పకటించారు 20వ అక్షాంశరేఖకు ఉత్తర ప్రాంతంపై బాంబుదాడులను ప్రెసిడెంట్ నిక్సన్ సస్పెండ్ చేశారన్న వార్తపై వ్యాఖ్యానినూ ఆవార్తకు ఆధారం లేదనీ నిన్న సైనిక మందిరంలోను ఆ మండలానికి ఉత్తర దక్షిణ ప్రాంతాలలోను విమాన దాడులు ప్రనుతం కొనసాగుతున్నాయని రక్షణమంత్రి చెప్పారు

20వ అక్షాంశరేఖకు ఉత్తర ప్రాంతంపై బాంబుదాడులను సస్పెండ్ చేశారన్న వార్తను ధృవపరచడానికి కానీ ఖండించడానికి కాని వాషింగ్టన్‌లో దక్షణశాఖ ప్రతినిధి నిరాకరించారు

రాజకీయంగా ప్రాముఖ్యం ఉన్నట్టు యుద్ధ రంగాలనుండి కమ్యూనిస్టు దళాలు ఉపసంహరించుకున్న నూరవరాలు లేవని సైగాన్‌లోని అమెరికన్ సైనిక వర్గాలవారు చెప్పారు అయితే తుపడిచొచ్చగెకొన్న సందర్భాల సంఖ్య గతఅదివారం తర్వాత తగ్గిపోయినదని వారు అన్నారు.

నిన్న మూడు రంగాలలో దాదాపు700 మంది ఉత్తర వియత్నామ్ సైనికులు మరణించారని దక్షిణ వియత్నామ్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించినది

దక్షిణ వియత్నామ్‌లోని కమ్యూనిస్టు సైనిక స్థావరాలపై అమెరికన్ యుద్ధవిమానాలు నిన్న 500 పర్యాయాలు దాడులు జరిపాయని అమెరికన్ సైనిక వర్గాల వారు చెప్పారు

తమ సైనికులు 50 మంది మరణించారనీ 144 మంది గాయపడ్డారనీ దక్షిణ వియత్నామ్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించినది

హనోయ్‌కి సోవియట్ మద్దతు పునరుద్ఘాటన

మాస్కో: ఉత్తరవియత్నామ్‌కుఆయుధ సహాయం అందజేసే దశాలు అమెరికన్ ప్రతీకార చర్యలకు బాధ్యత వహించవలసి

(మిగతా 2వ పేజీలో)

సి.బి.ఐ విచారణకై 11 మంది విద్యార్థి నాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్ ఏప్రిల్ 18

పరిపాలనా యంత్రాంగంలోని మూల్యంగా పోలీస్‌శాఖలోని అభివృద్ధి నిరోధక శక్తులకు "అధికారంలో ఉన్న రాజకీయ ముఠా"కు మధ్య ఉన్న గూఢ సంబంధాలను గురించి సిబిఐ విచారణగాని పార్లమెంటరీ విచారణ గాని జరగాలని 11 మంది విద్యార్థి నాయకులు నేడొక ప్రకటనలో కోరారు

జూపల్లి రెడ్డి హత్య సంఘటన ముందుగా ఆలోచించి చేసినది కాదని డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ చేసిన పకటన వారు ఖండించారు

ఈ పకటనపై సోపలిస్ యూత్‌ఫ్రంట్ కన్వీనర్ శ్రీ కె వెంకటరామారెడ్డి శ్రీయుతులు నిరిల్‌రెడ్డి డి శ్రీనివాస్ ఏజయ్ కులకర్ణి ఏమ్ సంజీవరెడ్డి ప్రభాకర్ యాదగిరిరావు ప్రతాప్‌రెడ్డి సూర్యారావు యాదవరెడ్డి సంతకాలు చేసారు

భూసంస్కరణల సమస్యపై ప్రధానితో ముఖ్యమంత్రి చర్చలు

త్వరలో కొత్తశాసన నిర్మాణానికి నరసింహారావు హామీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

కాంగ్రెస్ ఎన్నికల పణాళికలో చేసిన వాగ్దానాలకు అనుగుణంగా భూసంస్కరణలను శీఘ్రగతిగా అమలుపరచవలసిన అవశ్యకతపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వి నరసింహారావు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలుజరపనట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంగా సత్వరగతిలో కొత్త శాసన నిర్మాణానికి శ్రీ నరసింహారావు అనే పదిర్చారు

శ్రీ నరసింహారావు కేంద్ర హోమశాఖ సహాయమంత్రి శ్రీ కె సి పంత్‌నుకూడా నేడు కలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లో సర్వేయర్ల పరీక్షీకరణ ఫలితంగా ఉత్పన్నమైన అవస్థకు సంబంధించిన సమస్యలను పరిష్కారం మార్గాలను సత్వరంగా నిర్ణయించాలని కోరారు

నిర్మాణ కార్యక్రమాలు గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షితులతో కూడా ముఖ్యమంత్రి చర్చలు జరిపారు

శ్రీ నరసింహారావు రేపు ఢిల్లీకి తిరుగుముఖం పట్టి హైదరాబాద్ వెడతారు

భూసంస్కరణల అమలుకు ప్రభుత్వ శ్రద్ధాసక్తులు

హైదరాబాద్ ఏప్రిల్ 18 (పి టి ఐ)

వ్యవసాయరంగంలో సాంఘిక న్యాయాన్ని పరిపూర్ణ విధంగా భూసంస్కరణలను అమలుపరచే నిమిత్తం అవసరమైన చర్యలు గైకొనడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజ వేయడంలేదని ముఖ్యమంత్రి శ్రీ వి వి నరసింహారావు ప్రకటించారు

ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థుల బృందం ముఖ్యమంత్రితో జరిపిన ఇంటర్వ్యూ అనంతరం హైదరాబాద్ కేంద్రం నుండి నేడు ప్రసారమైనది

భూసంస్కరణల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని నిర్దిష్ట పథకం ప్రకారం భూసంస్కరణలను ప్రభుత్వం చురుకుగా చర్యలు తీసుకుంటున్నదని శ్రీ నరసింహారావు ఆ ఇంటర్వ్యూలో చెప్పారు

భూ కమతాల గరిష్ఠ పరిమితి చట్టంలో యిటీవల చేసిన సవరణను అయన ప్రస్తావించి కమతాల పరిమితి తగ్గింపు విషయంలో ప్రభుత్వం సరైనమార్గాన్ని యిదివరకే అవలంబించినదని, ఆ పరిమితిని యింకా తగ్గించడం అవసరమైనయితే యీ విషయాన్ని వివిధ అంశాల దృష్ట్యా పరిశీలించవలసి ఉంటుందని ఆ యన చెప్పారు

ఇంటర్మీడియేట్ స్థాయిలో వివిధ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యిదివరకే నిర్ణయించినదని యీ సందర్భంగా వివరాలను రూపొందిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు

ఉర్దూ భాషకు రాష్ట్రంలో యింత కాలంగా ఉంటున్న ప్రాధాన్యత యికముందు కూడా ఉంటుందని అయన అన్నారు

చిన్న వార్తా పత్రికల సమస్యాన్ని సహృదయంతో గ్రహించినదనీ చిన్న పత్రికలను వీలయినంత వరకు పోత్సహించడమే ప్రభుత్వ విధానమనీ ముఖ్యమంత్రి చెప్పారు

ఉద్యోగావకాశాలు డిఫెన్స్ పద్ధతిని రద్దు చెయ్యడం, ధరల పెరుగుదల మొదలైన సమస్యలు కూడా ఇంటర్వ్యూలో ప్రస్తావనకు వచ్చాయి

అపోలో యంత్రాలలో స్వల్పలోపం సరుజాటు

స్పేస్ సెంటర్ హ్యూస్టన్) ఏప్రిల్ 18 (ఎ పి)

"అపోలో 16" వ్యోమనౌక గమనాన్ని కమతద్వారా దేని యంత్రాలలో ప్రచ్ఛన్న లోపాన్ని కమాండ్‌పిప్ పైలట్ థామస్ కె మాట్టింగ్లీ నవరించారు

నేడు ఉదయం జరాలెదను పెల్లడం ద్వారా "అపోలో-16" గమన పథాన్ని స్వల్పంగా సవరించారు

వ్యోమనౌక గమనాన్ని సూచించే యంత్రాలలో లోపం ఎందుకు వచ్చినదో ఇంకా అంతు కాలదనీ వ్యోమ యాత్రికులను నేడు ఒకగంట ముందుగా నిద్రలేపాలా ఎందుకు జరిగిందో తెలుసుకోవడానికి సయత్నిస్తామనీ ఇక్కడ అధికారులు చెప్పారు

పాకిస్తాన్‌లో రాష్ట్ర శాసన సభల సమావేశం వాయిదా

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

శుక్రవారం జరగవలసిన పాకిస్తాన్‌లోని రాష్ట్ర శాసన సభల సమావేశాన్ని వాయిదా వేసినట్టు పాక్ రాజకీయ వ్యవహారాల మంత్రి గులామ్ ముస్తఫా పకటించారు

బంగ్లాదేశ్‌కు కామన్వెల్త్ సభ్యత్వం

లండన్ ఏప్రిల్ 18 (రాయిటర్)

బంగ్లాదేశ్ రిపబ్లిక్‌కు కామన్వెల్త్‌లో 22వ సభ్యదేశంగా నేడు చేర్చుకొన్నారు

యుద్ధ కాలంలో పాకిస్తాన్‌కు బాంబుల్ల సరఫరా

న్యూయార్క్ ఏప్రిల్ 18 (పి టి ఐ)

ఇటీవలి యుద్ధకాలంలో పాకిస్తాన్‌కు జోర్డాన్ లిబియా దేశాలు అమెరికా కాంటినెంటల్ సరఫరా కంపెనీ నిజాయితీని ఇక్కడి అధికారులు నేడు ధృవీకరించారు.

నగరంలో ఉష్ణాంశ

హైదరాబాద్ ఏప్రిల్ 18

గరిష్ఠ ఉష్ణోగ్రత: 37 సెం డి
కనిష్ఠ ఉష్ణోగ్రత: 24 సెం డి

ఏజన్సీ ప్రాంతాలకు త్వరలో కొత్తరోడ్లు

పథకం మంజూరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విశాఖపట్నం ఏప్రిల్ 13

చింతపల్లి పాడేరు, గూడెం పాడు లలోని రెండువేల ఎకరాల విస్తీర్ణంలో కాఫీ తోటల్ని పెంచడానికి 87 లక్షల రూపాయలు ఖర్చు కాగల ఎదకాన్ని ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేయనుంది

అటవీశాఖ మంత్రి శ్రీ సాగి నూకారాయణరాజు "ఆంధ్రభూమి" విలకరికి ఈ విషయం తెలియజేసారు

తూర్పుగోదావరి జిల్లాలోని మూడువేల ఎకరాల విస్తీర్ణంలోను శ్రీ కాకినాడ జిల్లాలోని 760 ఎకరాలలోనూ 47 లక్షల రూపాయలఖర్చుతోకాఫీతోట్లని పెంచడానికి ప్రతిపాదనల్ని రూపొందించినట్టు అయన తెలియ జేశారు

కొనసీమలాలో ముఖ్యంగా గుంటూరు నెల్లూరు జిల్లాలో జీడిమామిడి తోటలను విస్తరించ జేయనున్నట్టుగూడా మంత్రి వెల్లడించారు

ప్లైవుడ్ పరిశ్రమకోసం పెట్టుకొన్న దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలనున్నదనీ అటవీశాఖ డిప్యూటి కన్సర్వేటర్ శ్రీ బి నుబ్బారావు ఒక ఇంటర్వ్యూలో తెలియ జేసారు

వీధి దీపాల కొరత

విశాఖపట్టణంలో వీధి దీపాలు లేకపోవడంవల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి కొన్నిచోట ఇతర వాడుకలలో కూడా ప్రజాప్రతినిధులం విద్యుచ్ఛక్తి శాఖ ఉన్నతాధికారులను కలుసుకుని చర్చించారు

విమాన ప్రమాదం: 60 మంది మృతి

అంకారా ఏప్రిల్ 18

టర్కీ ఆకాశన ఎయిర్‌లైన్స్ విమానానికి సంబంధించిన ప్రమాదంలో 60 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు 60 మంది చనిపోయారు

ఇక్కడి నుండి అందినట్టు ఈ విమానం ఎయిర్ ఫ్రాన్స్ కోలాది సిబిటికి ప్రమాదం సంభవించింది

పచ్చే ఆగస్టులో ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (పి టి ఐ)

వచ్చే ఆగస్టు 31వ తేదీన ప్రతిపక్ష కాంగ్రెస్ శ్రీ సాదిక్ అలీ స్థానే నూతన అధ్యక్షుడని ఎన్నుకోవలసి ఉన్నది

జూలై 1నాటికి పార్టీ ప్రాథమిక సభ్యత్వ జాబితాలను ప్రకటిస్తారు

కాణె అస్తమయం

బొంబాయి ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన సంస్కృత విద్వాంసుడు పద్మవిభూషణ్ పి వి కాణె నేటి రాత్రి యిక్కడ మృతి చెందారు అయన వయస్సు 92 సంవత్సరాలు ప్రభుత్వం 1963 సంవత్సరంలో పద్మవిభూషణ్ కాణేకు "భారతరత్న" అవార్డు యిచ్చినది.

భుట్టోకు ప్రధాన ఇందిర లేఖ

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (పి టి ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టోకు నేడొక లేఖ వ్రాశారు

సిలువేసిన కవరులో భద్రపరచిన ప్రధాని లేఖను ఢిల్లీలోని స్విస్ రాయబారికి అందజేశారు ఆ లేఖను స్విస్ రాయబార కార్యాలయంవారు ఇస్లామాబాద్‌లో పెషిడెంట్ భుట్టోకు అందజేసేఏర్పాట్లు చేసారు

ప్రధాని లేఖలోని విషయాలు తెలియడం లేదు కాని, భారత-పాకిస్తాన్ ఉభయ సర్వలకు సాధ్యమైన ఏర్పాట్లుచేసే నిమిత్తం ప్రత్యేక దూతలస్థాయిలో యిరుదేశాల మధ్య సమావేశం ఎప్పుడు ఎక్కడ జరుగాలనే విషయాలకు సంబంధించినదిగా భావిస్తున్నారు

ప్రత్యేక దూరత స్థాయిలో యిరుదేశాల మధ్య సమావేశం ఏర్పాటనకు అంగీకారం తెలుపుతూ పాకిస్తాన్ అధ్యక్షుడు యీనెల 9వ తేదీ పంపిన లేఖ 12వ తేదీనయ్యిక్కడ ప్రభుత్వానికి అందినది

శుక్రవారం నుండి పాకిస్తాన్‌లో సైనిక పాలనకు స్వస్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

నేవనల్ అసెంబ్లీ ఆమోదించినతాత్కాలిక రాజ్యాంగం ప్రకారం పెషిడెంట్ భుట్టో లాంఛనంగా శుక్రవారంనాడు అధ్యక్షపదవి స్వీకారంచేసి, మూడు సంవత్సరాలుగా అమలులోఉన్న సైనిక పాలనాన్ని తొలగిస్తారు

రావల్పిండిలోని రేస్‌కోర్సు మైదానం వద్ద జరిగే పెద్ద బహిరంగసభలో మొదటి ప్రెసిడెంట్ భుట్టో ప్రధాన న్యాయమూర్తి చేత ప్రమాణ స్వీకారం చేయిస్తారు అనంతరం ప్రధాన న్యాయమూర్తి మూతన అధ్యక్షుడుగా భుట్టోచేత ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

రెండు హత్యల కేసులో ఇద్దరికి మరణదండన, మరోఇద్దరికి జన్మఖైదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 18

ఆదిలాబాద్‌జిలాలో 1970 సంవత్సరం ఏప్రిల్ 24న జరిగిన రెండు హత్యలకు సంబంధించిన కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇద్దరికి మరణ దండనను మరో ఇద్దరికి యావజ్జీవ కారాగారశిక్షను విధించినది

న్యాయమూర్తులు సాంబశివరావు: రామచంద్రరాజు విచారించిన ఈ కేసులో మరణ దండన విధించబడినవారుగున్నా లక్ష్యయ్య అంగం భూమయ్య: యావజ్జీవ కారాగారశిక్ష పడినవారు మేకా మల్లయ్య, మలవి అంబారావు

ఈ కేసును లచ్చుపటేల్ ఓ మల్లయ్య అను వారి హత్యకు సంబంధించినది వారుఇద్దరు పేర్కొనబడిన గిన్నదేవి అనే ఇరుగుపొరుగు గ్రామాలవారు

భూమయ్య గౌడ్‌లకు హతులతో ఎట్టి శత్రుత్వం లేదు మల్లయ్య అంబారావుకు భూమి తగాదాఉన్నది అంబారావు మిగతా ఇద్దరు నిందితులను లచ్చుపటేల్ మల్లయ్యలను హత్య చేయవలసినదిగా కోరాడు

సమగ్ర దర్యాప్తునకై వైస్ ఛాన్సలర్ విజ్ఞప్తి

హైదరాబాద్ ఏప్రిల్ 18

విశ్వవిద్యాలయంలోని విద్యార్థి సంఘాలపై ఆధిపత్యం వహించడానికై కొన్ని సంస్థలు అవలంబించిన విధానాలే ఈ నెల 14న యూనివర్సిటీవిద్యార్థి జార్జిరెడ్డిహత్యకు దారి తీసినదని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి ఒక పత్రికా పకటనలో పేర్కొన్నారు

ఈ విషయంలో కొంతమంది అనుమానితులను అరెస్టు చేయడం ముదావహం మిగతా వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నారు అధిక సంఖ్యలో ఉన్న సాయుధ పోలీసుల సమక్షంలో ఈ దుస్సంఘటన జరగడం ఆ సందర్భంలో ఎవరినీకూడా అరెస్టు చేయక పోవడంపట్ల ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసారు. ఈ విషయంలో సమగ్రమైన దర్యాప్తు జరిపించి, ఈ సంఘటనలో నిర్దాక్షిణ్యంగా వ్యవహరించిన అధికారులపై తీవ్రచర్యలు గైకొనాలని విద్యార్థులలో పెలకొన్న ఆందోళనలు తొలగించి తిరిగి వారు తమ మామూలు విద్యావ్యవహారాలలో మునిగిఉండేలే వాతావరణాన్ని కలుగ చేయాలని శ్రీ నరోత్తమరెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

హింసా విధానాలవల్ల విశ్వవిద్యాలయ సంస్థల అక్రమ చర్యలను అరికట్టడానికై విశ్వవిద్యాలయ అధికారాల పరిధి మేర అవసర చర్యలు గైకొంటామని వైస్ ఛాన్సలర్ అన్నారు.

తమిళనాడు విధాన పరిషత్తులో డి. ఎమ్. కె. మెజారిటీ

మద్రాసు ఏప్రిల్ 18

తమిళనాడు విధాన పరిషత్తులో డి ఎమ్ కె కు మెజారిటీ లభించింది మొత్తం 63 మంది సభ్యులు ఉన్న ఈ పరిషత్తులో డి. ఎమ్. కె. బలం ఇప్పుడు 33

చర్చలద్వారా నదీజలాల వివాద పరిష్కారానికి కేంద్రం సూచన

బెంగుళూరు, ఏప్రిల్ 18 (పి.టి ఐ)

కృష్ణానదీజలాల వంటి వివాదాన్ని ట్రిబ్యునల్‌లో కాక బయటనే పరిష్కరించుకునే విషయాన్ని పరిశీలించవలసినదిగా ఆంధ్ర మైసూర్‌లను దానితో సంబంధం కల ఇతర రాష్ట్రాలనూ కేంద్రం సూచించినట్టు ముఖ్యమంత్రి దేవరాజ్‌ఉర్సు నేడు విధానసభలో తెలిపారు

ఇటీవల ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశాన్ని కేంద్ర ఆహ్వానించిన సందర్భంలో కేంద్రం ఆ ప్రతిపాదన చేసినదని ఈ విషయంపై పశ్నప్రశ్నలకు సమాధానమిస్తూ అయన చెప్పారు

అర్బిత్రాలద్వారా వివాదాన్ని పరిష్కరించుకొనేటు తన వలుకుబడి ఉపయోగించడానికి కూడా కేంద్రం సంసిద్ధత ప్రకటించినట్టు అయన తెలిపారు

చర్చలద్వారా వివాదం పరిష్కరించుకోవడానికి మైసూర్ అత్యంతరి మీమీలేదని కూడా శ్రీ ఉర్సు చెప్పారు.

గుండె పోటువల్ల జనరల్ కౌల్ మృతి

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 యు ఎన్ ఐ

లెఫ్టినెంట్ జనరల్ బి ఎమ్ కౌల్ గుండెపోటువల్ల నేటి రాత్రి మరణించారు

పంచాంగం

బుధవారం, ఏప్రిల్ 19

శ్వేతి శ్రీ శాంధ్రమాన పరిధావి నామ సంవత్సర అధిక వైశాఖ శుక్ల పక్షి ఉదయం గం. 7-28 నిం॥ వరకు తదుపరి నవమి అస్తమి ఉదయం గం 11-36 నిం॥ వరకు. తర్వాత పునర్వసు పర్యం రాత్రి గం 11-32 నిం॥ నుండి గం. 1-08 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము కొత్తవ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ, స్టెత్యులేషన్‌కూ కిరాణాగ సంబంధ విషయములకూ, గృహ నిర్మాణమునకు మార్పులకూ. బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ ప్రయాణములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ స్టెత్యులేషన్‌కూ అపరాణాగ సరళకూ శుభము.

వ్యాపారరంగము:- పండ బంగారములు, పొగాకు. షేరు యధాతథముగా నుండును నూనెలు, నూనెగింజలు వంటి జినసరుకు ధర హెచ్చును

ఆంధ్రభూమి

బుధవారం, 19 ఏప్రిల్ 1972

ప్రెసిడెంట్ నిక్సన్ ఉన్మాద చర్య

ఉత్తర వియత్నామ్‌పై అమెరికన్ విమానాలు కురిపిస్తున్న బాంబుల వర్షం యుద్ధాన్ని విస్తరిల్లచేసే ప్రమాదానికి దారితీయవచ్చునని మన విదేశాంగశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్‌గారు మొన్న లోక్‌సభలో ఆందోళన వ్యక్తపర్చారు.- బాలా మంది సభ్యులు అమెరికా రాక్షస ప్రవర్తనపట్ల ఆగ్రహం ప్రకటించారు

అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్‌గారు దిక్కుతోచని సంకట స్థితిలోపడి ఉక్రోషం పెంచుకుని, మారణహోమానికి దిగారు:- నూటయాభై [బాలా భారీ రకం] బాంబరు విమానాలు 820 కిలోమీటర్ల భూభాగం పొడుగునా ఉత్తరవియత్నామ్‌పై జడివానవలె సరికొత్త రకం బాంబులు కుండపోతగా వేస్తున్నాయి:- దాదిని మిలిటరీ స్థావరాలకు పరిమితం చెయ్యకుండా, జనావాస ప్రదేశాలన్నింటినీ ధ్వంసం చేస్తున్నాయి - అపార జననష్టం కలిగిస్తున్నాయి.- ముఖ్యంగా హనాయ్, హై ఫాంగ్, నగరాలను నేలమట్టం చెయ్యాలని ప్రెసిడెంట్ నిక్సన్ అభిలాష

నివారించే శక్తి ఎవరికుంది:- ప్రెసిడెంట్ నిక్సన్ పైశాచిక చర్యను మన కేంద్ర ప్రభుత్వం ఖండించింది.- లోక్‌సభలో ప్రసంగించిన అన్ని పార్టీల సభ్యులూ అమెరికన్ చర్యను ఘాటుగా విమర్శించారు:- నైతికంగా తమ ఆక్షేపణ ప్రకటించారు:- చర్చలో పాల్గొన్న సభ్యులందరూ యించుమించు ఏకాభిప్రాయాన్ని వెలువరించారు:- పరిస్థితి అలాంటిది

> రెండు రోజుల విశాఖగణ సమవాకారం తరవాత, విమాన దాడుల ఉధృతాన్ని కొద్దిగా తగ్గించవలసిందని ప్రెసిడెంట్ నిక్సన్ ఆజ్ఞాపించినట్లు నిన్న మధ్యాహ్నం [మంగళవారం] వార్త వెలువడింది:- 20వ అక్షాంశరేఖ అవతల భూభాగం మీద బాంబు దాడి తాత్కాలికంగా నిలిపివేయాలన్నారట నిక్సన్.

అందులో మళ్ళీ చిన్న షరతు యిరికించారు:- ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం ఎలా అనుస్పందిస్తుందో, చూస్తారట:- రాజకీయంగా ఏవైనా ప్రతిపాదనలతో ముందుకు వస్తుందా:- హనోయ్, హై-ఫాంగ్ నగరాలను తిరిగి బాంబు చేసే అవకాశం ఉందట:- ఇలాంటి ప్రకటనలకు అర్థంలేదు.- భారీ దాడుల మధ్య స్వల్ప విక్రాంతికి అర్థం ఒకటే:- బెదిరింపు:- సర్వనాశనం చేసేస్తాం జాగ్రత:"- అని హెచ్చరించడం.- అంతకంటే వేరేఉద్దేశంలేదు:- తాత్కాలిక విరమణ ప్రోద్బల కారణాలు మానవత్వమూ, శాంతి ప్రియత్వమూ, కానేకావు:- ఉత్తర వియత్నామ్ ప్రజల వీరోచిత స్వాతంత్ర్య సంగ్రామాన్ని అణచివేయడం నిక్సన్ తరంకాదు

అంతర్జాతీయ రంగంలో వివాదాల పరిష్కారానికి ఆయుధబలాన్ని వినియోగించరాదనీ, డిప్లొమాటిక్ చర్చలద్వారా రాజీమార్గాలన్వేషించాలనీ, ప్రెసిడెంట్ నిక్సన్ మహాశయుడు యీ మధ్యనే పెకింగ్‌లో చౌ-ఎన్-లైగారితో కలిసి మనకు జ్ఞానబోధ చేశారు.- ఇవాళ తను చేస్తున్నదేమిటి:-

కనీస పక్షం నైతిక విలువలకూ, సాధారణ మానవత్వానికీ తిలోదకాలిచ్చిన క్రూర వ్యక్తిగా ప్రపంచ ధర్మవేదికముందు నిక్సన్ నిలబడ్డారు:- నిఖిల ప్రపంచాన్ని సవాల్ చేస్తున్నారు:- బాంగ్లాదేశ్ విమోచన పోరాటంలో మనకు శ్రీరంగనీతులు చెప్పిన నిక్సన్, యివాళ తను చేస్తున్న దేమిటి:- ఒకానొక రాక్షసకాండను, మూక ఉమ్మడి జనహత్యను, అంతమొందించి, నిస్సహాయులను రక్షించడానికి బాంగ్లాదేశ్‌లో మనసైన్యాలు పోరాడాయి:- ప్రపంచ దేశాల అంతరాత్మ కొడిగట్టిపోతే మన ప్రభుత్వం ముందుకొచ్చి మానవత్వాన్ని పునరుద్ధరించింది

మానవత్వాన్ని మంట కలుపుతున్న నిక్సన్, ఉత్తర వియత్నామ్‌ను "దాసోహ" మనిపించాలని ఉన్మాదివలె ప్రవర్తిస్తున్నాడు:- అమెరికన్ యుద్ధ విమానాల బలం అజేయమని అతడి భ్రాంతి:- అంతేగాని, ఒక దేశం మొత్తం ప్రజలు స్వతంత్రతకోసం వజ్ర సంకల్పంతో పోరాడితే, వారిని అణచివేయడం ఎంతటి అయుధబల సంపన్న దేశానికైనా అసాధ్యమని, ప్రపంచ చరిత్ర పదేపదే రుజువు చేసిన సంగతి నిక్సన్‌కు తెలియదు:- ఇంగితజ్ఞాన శూన్యులు యిలాగే రెచ్చిపోతారు:- వాళ్ళకు చివరకు శృంగభంగతప్పదు:- బాంబులవర్షం ఉత్తర వియత్నామ్ స్వాతంత్ర్యయోధులను మరింత గట్టి పరుస్తుంది:- ఇరవై సంవత్సరాలనుండి ఉత్తరవియత్నామ్‌లో అమెరికన్లు యుద్ధంచేస్తున్నా, వియత్నామ్‌దేశం యింకా మిగిలి ఉంది:- అంతిమ విజయం వారిదే:- అమెరికాదేశమే చివరకు దివాలా తీస్తుంది.

ఇంతకూ, తమదేశానికి వేనవేలమైళ్ళ దూరంలోఉన్న వియత్నామ్‌లో అమెరికన్ ప్రభుత్వ లక్ష్యం దేనికి:- పరమ నికృష్టమైన సామ్రాజ్యవాద విజృంభణకు యింతకంటె నిదర్శనం ఉండబోదు:- సంపన్న పశ్చిమరాష్ట్రాలవారు గుడ్డప్పగించి చూస్తున్నారు:- బాంగ్లాదేశ్‌లో మనసేనలు ప్రవేశించిన మరుక్షణమే ఒంటికాలుమీద లేచిన బిక్యరాజ్యసమితీ, భద్రతామండలీ, ఇవాళ ఏమైనాయి:- అమెరికా అనేసరికి వాటి నోరు పడిపోయిందా:- ఎందువల్ల:- అత్యుగ్రరాజ్యం కనుక, ఎంత హీనంగా ప్రవర్తించినా మాటాడకూడదా:- పాశ్చాత్య రాజ్యాల దృష్టిలో ఆసియా దేశాల ప్రజల ప్రాణాలకు అవగిలజంత విలువలేదు:- యదేచ్ఛగా తుడిచిపెట్టవచ్చును:- కాని, అమెరికన్ సామ్రాజ్యవాదానికి అంతిమ మదియలు సమీపిస్తున్నాయి:- వియత్నామ్ వీరయోధులు అమెరికన్ రాక్షసత్వాన్ని చీల్చి చెండాడుతున్నారు:- త్వరలోనే భూస్థాపితం చేసి గోరీ కడతారు.

దాసరి రిత్యా చేనేత కార్మికులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 18

దోవతులను, చీరలను తొలి మిలుకు మరమగ్గాలు ఉత్పత్తి చేయడాన్ని నిషేధించటానికై రాష్ట్ర ప్రభుత్వం ఒక శాసనాన్ని చేయాలని ఆ విధంగా చేనేత పారిశ్రామికులకు చట్ట బద్ధమైన రక్షణ ఇవ్వాలని ఇక్కడ రెండురోజులపాటు సమావేశమైన ఆంధ్ర వదేశ్ చేనేత కాంగ్రెస్ కార్యవర్గం అభ్యర్థించినది

కేంద్ర చేనేత సహకార సంఘాలనుండి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం వస్త్రాలను కొనాలని తగిన నిధులు లేక ఉత్పత్తి చేసిన వస్త్రాలకు మార్కెట్ లేక ప్రాథమిక చేనేత సహకార సంఘాలు చాలా భాగం నష్టంగా తయారవుతుండటంపై కార్యవర్గం ఆందోళనను వ్యక్తం చేసినది.

నూలుదారపు పరిశీలనకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ సిఫారసులను చేనేత కాంగ్రెస్ కార్యవర్గం ఆహ్వానించినది కేంద్ర చేనేత సహకార సంఘాలు ప్రాథమిక సహకార సంఘాలకు లబించవలసిన రిబేటును ప్రభుత్వం వెంటనే చెల్లించాలని 1970అక్టోబరుకు ముందున దరఖాస్తుచేసిన వస్త్రాలు ఉత్పత్తిచేసేవారికి సూలు సబ్సిడీ రాయితీలను కెమికల్స్‌ను సరఫరాచేయాలని ఈ కార్యవర్గం కోరినది.

తిరుపతిలో పురావస్తు ప్రదర్శనశాల ఏర్పాటు

మంత్రి శ్యామరావు ప్రకటన

హైదరాబాద్ ఏప్రిల్ 18 (పిటిఐ)

తిరుపతిలో త్వరలో పురావస్తు ప్రదర్శనశాలను నెలకొల్పుతారు

తిరుపతిలో పురావస్తు ప్రదర్శనశాలను నెలకొల్పాలని ఒక ప్రతినిధివర్గం చేసిన విజ్ఞప్తిని కీడా వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి శ్రీ యం. ఆర్. శ్యామరావు అంగీకరించారు

తిరుపతిలో స్టేడియమ్ నిర్మాణానికి సర్వేలు గైకొంటామనికూడా హామీఇస్తూ రాష్ట్రంలోని మిగతా పట్టణాలలోకూడా క్రమంగా స్టేడియమ్‌లను నిర్మిస్తామని ఆయన అన్నారు

బందిపోటు దొంగల ముఠా నాయకుడు నాథూసింగ్ లొంగుబాటు

గ్వాలియర్ ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

బందిపోటుదొంగల ముఠా నాయకుడు నాథూసింగ్ నేడు గ్వాలియర్ రిజ్వేస్టేషన్‌లో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఎదుట లొంగిపోయాడు

నాథూసింగ్ 1960 నుండి తప్పించుకు తిరుగుతున్నాడు ఆయనను పట్టి ఇచ్చిన వారికి 20 వేల రూపాయల బహుమానం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 200 వేరాంతో ఆయనకు సంబంధం ఉన్నది.

నిజామాబాద్‌లో మంత్రి రాజారామ్ సన్మానసభ వాయిదా

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఏప్రిల్ 18

చేనేత సహకార రజిస్ట్రార్ పాక్టరీల శాఖమంత్రి శ్రీ శ్రీ రాజారాము గౌరవార్థం ఈ నెల 20 తేదీన యిక్కడ జరుగవలసిన సన్మాన సభకు యితర కార్యక్రమాల దృష్ట్యా మంత్రి హాజరు కాలేనందున వాయిదా వేసినట్లు నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంతోష్‌రెడ్డి ప్రకటించారు సన్మానసభ వచ్చే నెల మొదటివారంలో జరుగుతుందని ఆయన తెలిపారు

శ్రీ సంతోష్‌రెడ్డి అధ్యక్షతనూ జాతీయ యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. రామారెడ్డి సంయుక్తంగా జారీ చేసిన మరో ప్రకటనలో విద్యార్థి నాయకుడు కార్తీరెడ్డి హత్యపట్ల సంతాపం ప్రకటించారు.

కార్మిక వివాదాల పరిష్కారానికి నిర్బంధ మధ్యవర్తిత్వం

మంత్రి టి. అంజయ్య సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18

కార్మిక వివాదాలను పరిష్కరించడానికి నిర్బంధ మధ్యవర్తిత్వ పరిష్కారం అనుసరణీయమని కార్మిక మంత్రి టి. అంజయ్య నేడు సూచించారు

ఇక్కడి కార్మిక విద్యా కేంద్రంలో కార్మిక శాసనాలు అనుబంధ అంశాలపై 50 వ 61 వ కార్మికుల బృందానికి శిక్షణ కార్యక్రమానికి ఆయన పారంభోత్సవం చేశారు. కార్మికుల సంక్షేమానికై ట్రేడ్ యూనియన్ నాయకులు కృషిచేయాలని ఆయన సలహా ఇచ్చారు

ప్రభుత్వ రంగ పరిశ్రమలు అభివృద్ధిని సాధించుతున్నాయని కార్మికులు ఈ పరిశ్రమల అభివృద్ధికి దోహదం ఇవ్వాలని ఆయన కోరారు

కార్మికులు పరిశ్రమల యాజమాన్య మధ్య కుదుర్చుకొనే అన్ని ఒప్పందాల మీద సంతకాలు జరుగడానికి పూర్వం ఆయా పరిశ్రమ కార్మికుల అభిప్రాయాన్ని పొందడం తగునని శ్రీ అంజయ్య సలహా ఇచ్చారు

ఈ కార్యక్రమానికి లేబర్ కమిషనర్ శ్రీ వి. కుమార్ అధ్యక్షత వహించారు కార్మిక విద్యా కేంద్రం ప్రాంతీయ డైరెక్టర్ శ్రీమతి ఇందుమతి మౌలిక్ మంత్రికి స్వాగతం చెప్పారు

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలల కమిటీ నగరానికి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 18

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలు జాతికి అర్థిక వనరుల ఏర్పాటును గురించి పరిశీలించటానికై కేంద్ర ప్రభుత్వంఏర్పాటు చేసిన తొమ్మిదుగురు సభ్యుల ఉన్నత స్థాయి సంఘం నిన్న రాష్ట్ర సాంకేతిక విద్యామంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ వరంగల్ ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ బోర్డుతోనూ సంప్రదింపులు జరిపింది

వరంగల్‌లోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలను కేంద్ర ప్రభుత్వం దేశమంతటిలోనూ ప్రప్రథమంగా స్థాపించేది అంతే కాక పరిశీలన అభివృద్ధికై కోట్లాది వత్తేకి కోర్సులను ఈ కళాశాలలో ఏర్పాటు చేయటం ద్వారా బిక్యరాజ్య సమితినుండి విశేషమైన అర్థిక సహాయాన్ని కూడా ఈ కళాశాల పొందగలిగింది

దూర్గా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సిలర్ శ్రీ జయకృష్ణ ఈ ఉన్నతస్థాయి సంఘం అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు ఆయన ప్రతినిధులలో ముగ్గురు తమ సంఘం నివేదికను ఈ సంవత్సరాంతంలోగా ప్రభుత్వానికి సమర్పిస్తుందని చెప్పారు.

పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి పర్యటన

పంచాయతీరాజ్ శాఖా మంత్రి శ్రీ దేవగీతారెడ్డి ఈ నెల 28వ హైదరాబాదు నుండి విమానంలో విశాఖపట్నం వెళ్ళారు అక్కడి జిల్లా పరిషత్ అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తారు అదే రోజు సాయంత్రం సింహాచలం వెళ్ళారు 29వ తారీఖున తిరిగివస్తారు

యెమాపూర్ గ్రామంలో 14 వేల ఆస్తి దోపిడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 18

మహబూబ్ నగర్ జిల్లా యెమ్మాపూర్ గ్రామంలో గత శనివారం వేకువజామున ఆరుగురు దుండగులు ఒక ఒంటరి ఇంటిని దోచుకున్నారు. ఈ ముఠా తుపాకులను కాల్చి గ్రామస్థులను బెదిరించి 14860 రూపాయల ఆస్తిని దోపిడీ చేశారు. లంబాడాలు దివ్యిన రాళ్ళ వల్ల కొందరు గ్రామస్థులు గాయపడినారు.

బాణాపు గ్రామంలో ఒకరి హత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18

అమ్మనబోలు బాణాపురం గ్రామంలో నివాగరాజ అనే వ్యక్తిని దాదాపు ముప్పది మంది కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు కొట్టిచంపారని తెలుస్తున్నది. భూమి తగాదా రాజకీయకక్ష కారణంగా ఈ హత్య జరిగినది

నాలుగవ తరగతి సిబ్బందికై ఖమ్మంలో ప్రత్యేక కాలనీ

ఖమ్మం, ఏప్రిల్ 18 (పిటిఐ)

నాలుగవ తరగతి సిబ్బంది నివాసానికి 105 ఇళ్ళ కాలనీనిర్మాణానికి పరిశ్రమల శాఖామంత్రి శ్రీ జె. వెంగళరావు శంకుస్థాపన చేసారు ఈ కాలనీ నిర్మాణానికి మొదటి నాలుగులక్షల రూపాయలు వ్యయమవుతాయి

జిల్లా కలెక్టర్ శ్రీ పార్థసారథి ఈ శంకుస్థాపన చేసారు ఈ కాలనీ నిర్మాణానికి మొదటి నాలుగులక్షల రూపాయలు వ్యయమవుతాయి.

శ్రీ వెంగళరావు ఈ సందర్భంలో పరిశ్రమల సెమినార్ కుటీరాపారంభోత్సవం చేసారు ఉత్సాహవంతులు ముందుకు వచ్చి మౌలిక పరిశ్రమల స్థాపనకు పూనుకోవాలని ఆయన ఈ సమావేశంలో విజ్ఞప్తి చేసారు

జిల్లా కలెక్టర్ శ్రీ పార్థసారథి ఈ సెమినార్‌లో ప్రసంగిస్తూ ఖమ్మంలో పారిశ్రామికవాడ ఏర్పాటుకు వంద ఎకరాలు కేటాయించామని ఇంతవరకు 860 దరఖాస్తులు వచ్చాయనీ తెలియజేసారు

స్వామి రామానంద తీర్థ స్మారక చిహ్నం ఏర్పాటుకు ప్రతిపాదన

హైదరాబాదు, ఏప్రిల్ 18 (పిటిఐ)

స్వామి రామానందతీర్థకు తగినస్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడానికి వివిధ ప్రతిపాదనలను పరిశీలించే నిమిత్తం ఇటీవల ఔరంగాబాద్‌లో ప్రథమ సమావేశం జరిగినది ఆ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు అధ్యక్షత సాహెబ్ సమ్రాబుద్దే, దిగంబర్‌రావు బిందూ, డాక్టర్ జి ఎస్ మెల్కోటె, ఇతరులు హాజరయినారు

రామానందతీర్థ స్మారకార్థం ఒకసంస్థను ఏర్పరచాలని ఆ సంస్థ తెలంగాణ, మరాట్వాడా, కర్నాటక ప్రాంతాలమధ్య స్నేహ సంబంధాలను పెంపొందించేదిగా ఉండాలని ఈ సందర్భంగా తుది నిర్ణయాన్ని మే 11వ తేదీన హైదరాబాద్‌లో జరిపే సమావేశంలో తీసుకోవాలని ఏకాభిప్రాయానికి ఔరంగాబాద్ సమావేశంలో వచ్చారు

బాజారు సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. అయ్యప్పకాశ్‌రామ్ అండ్ కంపెనీ

18.4.72

తెల్లజొన్నలు	94-00	100-00
కంది	76-00	84-00
పప్పు	84-00	85-00
పసుపు	216-00	250-00
కందులు	100-00	115-00
ఎర్రకందులు విస్నవి	100-00	105-00
పెసలు	150-00	160-00
మినుములు	170-00	180-00
శనగలు	90-00	100-00
ఉలవలు	68-00	70-00
బఠాణీ	98-00	150-00
నువ్వులు	70-00	75-00
ఆవులు	80-00	82-00
మక్కజొన్నలు	75-00	78-00
మిర్చి	250-00	260-00
చింతపండు	100-00	160-00
ఎలిగడ	45-00	70-00
తలిగడ	18-00	28-50
గోధుమలు	96-00	110-00
తుమ్మలు	85-00	94-00
నువ్వులు	265-00	280-00
ఇతాలి పలుకులు పెద్దవి	195-00	196-00
ఆముదాలు	115-00	116-00
పెద్ద కందివప్పు	165-00	172-00
చిన్న కందివప్పు	158-00	160-00
మిరప పప్పు	260-00	276-00
పెసర పప్పు	210-00	225-0
శనగ పప్పు	180-00	182-00
కరిశనగ పప్పు	210-00	220-00
రవియాలు	150-00	175-00
ఇతాలికాలు	90-00	110-00
కొత్త పొంగలు	130-00	140-00
పాత పొంగలు	165-00	175-00

విద్యార్థులచాటునఉన్న శక్తుల బయటపెట్టడానికి హత్యపై సమగ్ర దర్యాప్తు అవశ్యకత

హైదరాబాద్ ఏప్రిల్ 18

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో విద్యార్థిహత్యను కొంతమంది వ్యక్తులు జాతీయసంస్థలు రాజకీయంగా వదుకోవాలని పొందదానికి వినియోగించుకోడం విచారకరమని రాష్ట్ర జననమం సంయుక్త కార్యదర్శి శ్రీ బంగారు లక్ష్మణ్ ఒక ప్రకటనలో ఆరోపించారు కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం, కమ్యూనిస్టు పార్టీకి చెందిన యువజన విద్యార్థి సమాఖ్య జాతీయ కార్యదర్శి రాజకీయ జననమం తదితర సంస్థలపై ఆరోపణలు చేశారని ఆయన పేర్కొన్నారు విశ్వ విద్యాలయంలో అశాంతిని సృష్టించడానికై ప్రయత్నిస్తున్న రౌడీలమధ్య అంతఃకలహాలే హత్యకు కారణమని ఆయన అన్నారు ఈవిషయంలో న్యాయ విచారణ జరిపించి విద్యార్థులను హింసా కార్యక్రమాలకు పోత్సహిస్తున్న అసలు వ్యక్తులను బయటికి లాగాలని శ్రీ లక్ష్మణ్ కోరారు

కాంగ్రెస్‌వారు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసమై విద్యార్థులను ఉపయోగించుకుంటూ తీవ్రవాద దర్శకత్వంనమ్మారని పోత్సహించారని జనసంఘ్ నాయకుడు ఆరోపించారు.

ఇలాంటి సంఘటన ఇది ఒక్కటి మాత్రమే కాదని కళాశాలలోని ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయడానికై తీవ్రవాద శక్తులు వన్నిన వన్నాగంలో భాగం మాత్రమేనని ఆయన అన్నారు.

కళాశాలలను వెంటనే తెరవాలని విశ్వవిద్యాలయంలోతరచు ఉద్రిక్త వాతావరణాన్ని నృష్టిస్తున్న దుండగులపై తీవ్రచర్యలు గైకొనాలని శ్రీ బంగారు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

మొగ్దంపల్లి ఉన్నత పాఠశాల భవన ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 18

మెదక్ జిల్లా జహీరాబాద్ పంచాయతీ సమితికి చెందిన మొగ్దంపల్లి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల భవనానికి గత గురువారంనాడు విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పి. నరసింహారెడ్డి అధ్యక్షతవహించారు

పాఠశాలలో విద్యార్థులు అభివృద్ధి చేయడానికి తాము అన్నివిధాల సహకరించగలమని ప్రారంభోపన్యాసంలో విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ రామచంద్రన్ తెలియజేసారు పాఠశాల అభివృద్ధికి కృషిచేయవలసినదిగా ఆయన ఉపాధ్యాయులకు సలహా చెప్పారు

జహీరాబాద్ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ టి. పాండ్రారెడ్డి మాట్లాడుతూ పంచాయతీసమితి ఆధ్వర్యాన వచ్చేనున్న 180 ప్రాథమిక పాఠశాలలలో 52 పాఠశాలలకు మాత్రమే స్వంతభవనాలు ఉన్నాయనీ, మిగతావి పొడకర్యాలు ఏర్పాటుచేసి ప్రయివేట్ భవనాలు వూగిగుడిసెలలో నిర్వహిస్తున్నారనీ వివరించారు పాఠశాల భవననిర్మాణానికై నిధులు మంజూరు చేయవలసినదిగా ఆయన విజ్ఞప్తిచేసారు

తెలుగు పండితుడు శ్రీ మల్లారెడ్డి పాఠశాల నివేదిక చదివారు

మెదక్ జిల్లాపరిషత్ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎమ్ ఎ రషీద్ ప్రసంగించారు

మెదక్ జిలాలోని పాఠశాలలలోని విద్యా సంబంధమైన అనేక సమస్యలను శ్రీ పి నరసింహారెడ్డి తమ అధ్యక్షోపన్యాసములో విద్యాశాఖ డైరెక్టర్ దృష్టికి తెచ్చారు.

క్రీడా భూమి

ఆసియా ఫుట్‌బాల్ పోటీలో ఇండియాపై థాయ్‌లాండ్ గెలుపు

బాంకాక్, ఏప్రిల్ 18 (రాయిటర్)

14 వ ఆసియా యువజన ఫుట్‌బాల్ పోటీలో థాయ్‌లాండ్ ఆట 4-1 గోల్సు తేడాతో ఇండియాను ఓడించారు

ఆట సగం గడచిన సమయానికి ఉభయ జట్లలో నొక్కొక గోలు మాత్రమే చేసారు

నెహ్రూట్రాఫీ ఫుట్‌బాల్ పోటీల్లో ఆంధ్రజట్టు క్వార్టర్ ఫైనల్స్ చేరిక

కొచ్చిన్ ఏప్రిల్ 18 (పిటిఐ)

నెహ్రూ ట్రాఫీ ఫుట్‌బాల్ పోటీలో ఆంధ్రా ఎలెవన్ జట్టు 2-1 స్కోరుతేడాతో కేరళస్పోర్ట్స్ చెందిన ప్రీమియర్ టైర్స్ జట్టును ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రవేశించారు

ఆట సగమయ్యే సమయానికి ఏ ఒక్క జట్టూ గోలు కొట్టలేదు.

జలంధర్ పోలీస్‌జట్టుకు హాకీ ఛాంపియన్‌షిప్

బెంగుళూరు ఏప్రిల్ 18 (పిటిఐ)

ఆలిండియా పోలీస్ క్రీడోత్సవాలలో జలంధర్ బార్డర్ సెక్యూరిటీ పోలీస్ జట్టు హాకీ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారు

మైసూరులో జరిగిన బార్డర్ సెక్యూరిటీ జట్టు ఒకటికి గోలుకొట్టి విజయం సంపాదించారు

జనవాక్యం

ఆరుట్ల గ్రామానికి బస్సుల సౌకర్యం

ఆర్యా

హైదరాబాద్‌జిల్లా జహీరాబాద్ పట్టణం తాలూకా ఆరుట్ల గ్రామంలోని నవజీవన ఇతర ప్రాంతాలకు ప్రయాణము చేయడానికై నాలుగుమైళ్ళ నడచివెళ్ళి అచ్చత నుండి బస్సులపై ప్రయాణము చేయవలసి వస్తున్నది ఆరుట్ల గ్రామానికి 4 మైళ్ళ దూరంలోని జాపాల్ గ్రామమువరకు హైదరాబాద్‌నుండి ఆర్. టి. సి వారు లోకల్ బస్సులు నడుపుతున్నారు

ఇ జహీరాబాద్‌పట్టణం తాలూకా గ్రామాలలో కెల్లా ఆరుట్ల గ్రామం చాలపెద్దది. ప్రభుత్వ ఉద్యోగులు 100 మందికిపైగా ఉన్నారు జాపాల్ గ్రామంనుండి ఆరుట్లవరకు కంకర రోడ్డుగూడ ఉన్నది

జాపాల్ గ్రామంవరకు వచ్చే బస్సులు ఆరుట్ల గ్రామంవరకు నడిపి ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించగలరని ఆర్. టి. సి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేయదున్నాము

నాయినంపల్లి ఎట్టయ్య
నాయినంపల్లి శ్రీనివాస్
ఆరుట్ల

కొండమడుగులో నీటి వసతికై విజ్ఞప్తి

ఆర్యా

నల్గొండజిల్లా భువనగిరి తాలూకాలోని కొండమడుగు గ్రామములో కరువు పరిస్థితి వలన త్రాగుటకైన నీరు దొరకడం లేదు. గ్రామ ప్రజలు చాలా దూరమున ఉన్న వ్యవసాయపు బావులనుండి ఎడ్లబండ్లపై నీరు తెచ్చుకొనుచున్నారు. ఇట్టి పరిస్థితి ఎన్నడు ఏర్పడలేదు నీడ ప్రజలు ఒక మైలు దూరము నడిచి వెళ్ళి ఒక్క కుండ నీళ్ళను తెచ్చుకోవలసివస్తున్నది.

ఇటి పరిస్థితిలో కొనాయిల పథకం మంజూరు అయిఉన్నప్పటికీ సైఅధికారుల ప్రోత్సాహములేనందున కార్యనిర్వాహణలో జాప్యము జరుగుచున్నది:

నీడ ప్రజల ఇబ్బందిని గ్రహించి సాధ్యమైనంత త్వరలో మంచినీటి పథకం ప్రారంభించడానికై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాధికారులకు మనవి చేస్తున్నాము.

ఎస్. అబ్దుల్‌ఖదీర్,
ఎమ్. నర్సింహారెడ్డి,
తదితరులు.
కొండమడుగు

మే3తర్వాత నిరవధికసమ్మెకు నీటిసరఫరాసిబ్బంది నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 18

వచ్చే మే నెల 3వతేదీ తర్వాత ఏరోజు నుండిఅయినా నిరవధికసమ్మె ప్రారంభించాలని నగర నీటి సరఫరాశాఖ మజూర్ యూనియన్‌వారు నిన్న జరిగిన కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు

చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమకోర్కెలు సాధించుకోడానికి వారు యీ మెన్న తలపెట్టారు సంఘార్యక్షుడు శ్రీ బి యస్ మహదేవ్‌సింగ్ అధ్యక్షతన ఈ కార్యవర్గ సమావేశం జరిగినది కార్మికుల ఉద్యోగాలను శాశ్వతం చేయడం, యూనియన్‌ను గుర్తించడం, ఒప్పందాలను అమలుపరచడం వీరి కోర్కెలలో ముఖ్యమైనవి

పరిశ్రమలమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈనెల 15వ తేదీన హైదరాబాద్ ఫైవుడ్ ఇండస్ట్రీస్‌ను సందర్శించిన దృశ్యం కంపెనీ చైర్మన్ జ్ఞానసన్యాసి శ్రీ సి హెచ్ సత్యనారాయణరావు పరిశ్రమలసంస్థ అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి డిప్యూటీస్పీకర్ శ్రీ జగన్నాథరావు, పరిశ్రమల అడిషనల్ డైరెక్టరీ శ్రీ ధర్మారెడ్డి ప్రభృతులు కూడా చిత్రంలో ఉన్నారు

నల్లగొండ జిల్లాలో 100 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్ ఏప్రిల్ 18

నల్గొండకలెక్టరు శ్రీ కె.ఓబయ్య ఈ నెల 11వ తేదీన నల్గొండలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో ప్రసంగిస్తూ నల్లగొండజిల్లాలో గత సంవత్సరం 103 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడినదనీ 1971-72 సంవత్సరంలో 100 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే కార్యక్రమాన్ని అమలు జరుపవలసియున్నదనీ తెలిపారు.

పాడించగలిగిన భూమి విషయమై లక్ష్యాలను సవరించడానికి జిల్లాఅధికారులకు ఆయన సూచించారు. భూమి స్థాయిలో తక్కువ పిడతలు పన్నులు వగైరాలను తగ్గించగలిగిన సేకరించడానికి యత్నాలను అయత్నంచేయాలని భూమి అభివృద్ధి అధికారులకు సహకార శాఖ అధికారులకు ఆయన విజ్ఞప్తిచేశారు. పన్నుల బకాయిలు వసూలు కాక, ఉద్యోగస్థులు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు.

1971-72 సంవత్సరంలో 6956 కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించబడినాయని కలెక్టరు అన్నారు. నల్గొండజిల్లాలో మంచినీటి బావుల కొరత వున్నప్పటికీ 26లక్షల ఖర్చుతో 666 గొట్టపుబావులను తవ్వేపథకాన్ని పనిత్వం పంజూరుచేసినందనీ యింతవరకు 407 బావులను తవ్వి పంపుసెట్టు నెలకొల్పడం జరిగిందని ఆయన తెల్పారు. ఒరిస్సా పంటకాలంలో సకాలంలో విత్తనాలు పంపిణీ చేయాల్సిన అవసరాన్ని గూర్చి కలెక్టరు నొక్కివక్కాణించారు.

నగరంలో సినిమాలు

అజంతా	దాస్తాన్
క్యామ్	
సుధ	
రామకృష్ణ 35 ఎం.ఎం.	
దిల్షాద్	...సర్దార్
నవరంగ్	...కాంబే టు గోవా
అజంతా	దోస్తాన్
మినర్వా	
సంగీత్	ఉపహార్
ఆలోక్	
మనోహర్	
కల్పన	ఘటదాస్
ఆపా	
న్యూ లైట్	
ఖిల్లీ	...ఓ కాసతీ
స్వామి	
సాగర్	రాత మహల్
అమర్	
చిత్రాజ్	
సంగం	పోమరిపోతు
కమల్	
బసంత్	
సెలెక్	...అంతా మనమంచికే
సుదర్శన్	కలెక్టర్ జానకి
అంజలి	
అలంకార్	...అంతా మనమంచికే
సత్యం	...అమ్మమాట
వెంకటేశ్	
ప్యారడైజ్	నంపూర్ణ రామాయణం
రామకృష్ణ 70 ఎం.ఎం	...సబాష్
సప్తగిరి	...తగల్ ఓవర్ లండన్
శ్రీపతి	...డాక్టర్ జివాగో, హౌస్ ఆఫ్ హార్రర్స్
రీగల్ హౌస్	...రాజధాని
ప్లాజా	... విత్ కెనకిల్
విజయంతి	...తుమ్మసి
జీవన్	...పిలావిడుగా
కృష్ణ	...జానీ మేరా నామ్
రమణ్	...కాంబేటు గోవా
కాకతీయ	...ముహమ్మదీ బిన్ తుగక్
శాంతి	...మా యింటి కోడలు
సూర్యమహల్	... ప్రేమనగర్
శ్రీగత	...అంతా మనమంచికే

విశాఖపట్టణంలో సినిమాలు

అలంకార్	...కలెక్టర్ జానకి
నిలయం	...కపోతపోతు
నవరంగ్	...ప్రేమ నిరాకరణ
వరమేశ్వరి	...కాంచనమాలి
మూన్	...రాజమహల్
సత్యం	...అలిమ్మ అలీడ
రామకృష్ణ	...వైల్డ్ జస్ కలకత్తా
సరస్వతి	...మా యింటి కోడలు
లక్ష్మి	... మర్యాద
జగదాంబ	...కాంచనమాలి గోవా
మనోరమ	...ఆతూరాత్
శ్రీకాకుళమహల్	... గుడ
కాళేశ్వరి	...తుపూన్ కాదా యజ్ఞం
మహాలక్ష్మి	...కిత్కాదాసి
కృష్ణా	...అవార్కులి

విశాఖ గ్రామాలలో అగ్నిప్రమాదం

విశాఖపట్నం, ఏప్రిల్ 18 (యు.ఎన్.ఐ.)

చోడవరం తాలూకాలో గతవారం పెద్దవలి చొడుపాడ అంకుపాలెం గ్రామాలలో గతవారం సమాదంవల 150 ఇళ్లు కాలిపోయాయి

ఈ మూడు గ్రామాలలో తిరిగి ఇళ్ల నిర్మించుకునేందుకు ఒక్కొక్కరికి 650 రూపాయల వంతున ఎక్కువ సహాయం చేస్తుంది

విద్యార్హతలులేని వైద్యుల రిజిస్ట్రేషన్‌కు ఏడు రాష్ట్రాల వ్యతిరేకత

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

విద్యార్హతలలేకుండా గత 10సంవత్సరాలుగా వైద్యంచేస్తున్న వారిని రిజిస్టరు చేయడానికి పార్లమెంటరుగా గుర్తించాలన్న ప్రతిపాదనను ఏడు రాష్ట్రాలు తిరస్కరించాయి

ఆరోగ్యశాఖ సహాయమంత్రి శ్రీ డి పి చటోపాధ్యాయలోక్‌సభలో నిన్న శ్రీ ఎస్ ఎం ముదుగవాతం ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలియజేశారు

పశ్చిమ బెంగాల్ ఆంధ్రప్రదేశ్ గుజరాత్ మధ్యప్రదేశ్ జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలు ఏదుబేరిగ అమోదానికి సిఫారసు చేయడానికి పాంతాలు ప్రతిపాదనను వ్యతిరేకించాయి

పార్లమెంటు సభ్యుడు గుజరాత్ రాష్ట్రానికి గోవా దయ్యు డామన్ చండీగడ్ లక్షద్వీపులు మిజోరాయ్ దీవులు దాదానగర్ హవేలి కేంద్రపాలిత ప్రాంతాలు ఈ ప్రతిపాదనను అంగీకరించాయి

వంటాబ్ కెరళ, ఒరిస్సా రాజస్థాన్ యు పి తమిళనాడు ఢిల్లీ ఈ ప్రతిపాదనను కొన్ని పరతులపీద అంగీకరించాయి

ఈ ప్రతిపాదనను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఈఏడాది ద్వితీయ భాగంలో పరిశీలిస్తుంది

మే నెల 8 నుండి రాజ్యసభ సమావేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

రాష్ట్రపతి వచ్చే నెల 8వ తేదీన రాజ్యసభ సమావేశాలు జరగడానికి ఉత్తర్వులు జారీ చేసారు మే నెల 31వ తేదీ వరకు సమావేశాలు జరుగుతాయి.

కేంద్ర ప్రభుత్వ అండర్ సెక్రెటరీల జాబితాపై ఎక్స్‌పార్టీ సే

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

ఏప్రిల్ 4వతేదీన హోంమంత్రిత్వశాఖ జారీచేసిన కొలకు చేయబడిన అండర్ సెక్రెటరీల జాబితాపై న్యాయస్థానం కొన్ని ఆక్షేపణలు లేవనెత్తిన ఎక్స్‌పార్టీ సే ఇచ్చినది

1949 జూన్ 22వ తేదీనాటి హోంమంత్రిత్వశాఖ కార్యాలయం మెమొరాండంలోని అవసరాలకు తమను అండర్ సెక్రెటరీలుగా ఎపాయింట్ చేయాలని తమ సీనియారిటీకి భంగం కలుగకుండా చూడాలని జగదీశ్ చంద్ర వివిధ మంత్రిత్వశాఖల సెక్షన్ అధికారులు మరికొందరు పెట్టుకున్న రిట్ దరఖాస్తులపై కోరుతారు పై తీర్పు జారీ చేశారు

హోంమంత్రిత్వ కార్యాలయం మెమొరాండం సమావర్గీకరణ నర్వీసును లెక్కకు తీసుకోవాలని సూచిస్తున్నదని కాని 1972 ఏప్రిల్ నాలుగవతేదీన విడుదల చేసిన జాబితాలో ఆ నియమాన్ని ఉల్లంఘించారని పిటిషనర్లు తమ రిట్ దరఖాస్తులో పేర్కొన్నారు ఇటీవల ఒక తీర్పులో కోర్టువారు సీనియారిటీ నిజంధనను అమోదించారని కూడా దరఖాస్తుదారు సూచించారు

కొఠారి రాజీనామా లేఖపై లోక్‌సభలో మంత్రి ధృవీకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (యు ఎన్ ఐ)

ఆరోగ్య కార్యదర్శుల తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ కొఠారి ఒక లేఖ వ్రాసారని విద్యాశాఖ సహాయమంత్రి నూరుల్ హసన్ నిన్న లోక్‌సభలో ధృవీకరించారు

ఫిబ్రవరి 29లోగా తనను పదవినుండి విడుదల చేయాలని ఆయన ఆ లేఖలో కోరారని హసన్ చెప్పారు.

అయితే ఆ తరువాత ఆయన పదవిని కొనసాగేందుకు అంగీకరించారని హసన్ తెలియజేసారు

హైదరాబాద్‌కు సమీపంలో పంటలపరిశోధన వ్యవహారాల అంతర్జాతీయ సంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ ఏప్రిల్ 18

పంటలపరిశోధన వ్యవహారాల అంతర్జాతీయ సంస్థ తాలూకు సరాసరి కార్యక్రమాలు పూర్తిగా అమలు పరిచడానికి పెట్టుబడుల ఖర్చు సుమారుగా కోటి నుంచి కోటి ఇరవై లక్షల డాలర్ల వరకు ఉండగలదని ఇప్పటున్న పరిస్థితుల ప్రకారాన్ని బట్టి చూస్తే ఈ సంస్థలో అవసరమయ్యే సిబ్బందిని నియమించిన అనంతరం అవృత వ్యయం 25 నుంచి 30 లక్షల డాలర్ల వరకు కాగలదని లోక్‌సభలో వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే నిన్న తెలియజేశారు

వ్యవసాయ పరిశోధన వ్యవహారాల అంతర్జాతీయ సంస్థతాలూకునమూనా సమావేశాన్ని నిర్మాణ అభివృద్ధి వ్యవహారాల అంతర్జాతీయ బ్యాంకు మన దేశంలో ఈ సంస్థ నిర్వహించడానికి సహాయం చేస్తాయి. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరమైన హైదరాబాద్‌కు సమీపంలో నెలకొల్పుతారు

'రసతరంగిణి' సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవం

హైదరాబాద్ ఏప్రిల్ 18

సానికి శ్రీకృష్ణ ఆంధ్ర భాషా నిలయంలో "రసతరంగిణి" అనేసాంస్కృతిక సంస్థకు పారంభోత్సవం జరిగింది శ్రీ ఆచార్య తిరుమల అధ్యక్షత వహించారు డాక్టర్ సి నారాయణరెడ్డి సంస్థకు "రసతరంగిణి" అని నామకరణం చేయుటతోపాటు ప్రారంభోత్సవం కూడా చేస్తూ చైతన్యానికి సంకేతమే "తరంగిణి" అని అలాంటి చైతన్యానికి ఉద్యమమనే అరంలో వేగ పవనికం వ్యవహరిస్తున్నదని చెప్పారు ఇంతా యువ రచయితలు జాతిని జాగృతం చేసే మంచి వక్తలుగా కూడా తయారు కావాలని ఉద్బోధించారు

అతరువాత శ్రీ జి బాపురెడ్డి "రసతరంగిణి" స్వరూపానికి కొన్ని సూచనలు చేశారు

"రసతరంగిణి"కి శ్రీ ఆచార్య తిరుమల అధ్యక్షతన కందిపాటిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

ఉపాధ్యక్షులు: శ్రీ జితేంద్రరెడ్డి, కార్యదర్శి: శ్రీ కె నరసింహారావు ఉపకార్యదర్శి శ్రీ సి లాలేశ్వరిరెడ్డి; ఎడిటర్ శ్రీ ఎమ్ విశ్వనాథం. ఆర్గనైజర్: శ్రీపడాల రాములు

"రసతరంగిణి"లో పనిచేసేందుకు 50 మంది సభ్యులున్నారనీ కళాకారులందరికీ ఈ సంస్థ పుస్తక విమానం కాగలదని శ్రీ పడాలరాములు చెప్పారు

కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది

బెంగాల్, కాశ్మీర్ లలో ఎన్నికల నిర్వహణతీరుపై దర్యాప్తునకు కేంద్రప్రభుత్వ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (యు.ఎన్.ఐ. పి.టి.ఐ.)

పశ్చిమ బెంగాల్ జమ్మూకాశ్మీర్‌లలో అసెంబ్లీ ఎన్నికలు అన్యాయపూరితంగా జరిగాయన్న ఆరోపణను కేంద్ర ప్రభుత్వం నిన్న తిరస్కరించింది. దీనిపై ఏవిధమైన దర్యాప్తు జరిపించే ప్రసక్తి లేదని ప్రభుత్వం పేర్కొన్నది

ఈ రెండు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగిన తీరుపై బ్యాలెట్ పత్రాల ద్వారాగాని. లేక అఖిలపక్ష పార్లమెంటరీ సంఘం ద్వారాగాని దర్యాప్తు జరిపించాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు శ్రీనివాస్ మోపే అభ్యర్థించారు హోంశాఖకు చెందిన పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశంలో నిన్న ఆయన పై విధంగా కోరారు

పశ్చిమ బెంగాల్ విషయంలో శ్రీ మోపే చేసిన ఆరోపణలను సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాని శ్రీమతి ఇందిరా హేళన చేసారు తన ఉపన్యాసంలో లక్షిణాది ప్రజలు హిందు కావడాన్నిబట్టి చూసే జాతి కాంగ్రెస్‌పట. దాని పథకాల పట్ల మొగ్గు చూపారని అర్థమవుతుందని ఆమె అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రజలు కాంగ్రెస్ పట్ల ఆసక్తి కనబరచడంలో గల కారణాన్ని అంగీకరించాలని ఆమె శ్రీ మోపేకు సూచించారు.

1971లో ఎన్నికలు జరిగినప్పటిపోలింగ్ శిక్షణందే ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో పనిచేసారని హోంశాఖ సహాయమంత్రి శ్రీ కె.సి. పంత్ తెలియజేసారు మార్క్సిస్టు పార్టీకి ఈసారి తక్కువ స్థానాలు వచ్చినందుకై ఇప్పుడువారు ఆరోపణలు చేస్తున్నదని ఆయన అన్నారు

ఎన్నికలు అన్యాయంగా జరిగాయని శివలింగం 10 విద్యార్థులు మాత్రమే ఎన్నికల కమిషన్‌కు వచ్చారని తమమనోభావాలు తెలియకుండా నిరోధించినట్లు నలుగురు మాత్రమే ఆరోపించారని ఆయన అన్నారు

కాశ్మీర్‌లోని అనేక నియోజక వర్గాలలో అవకతవకలు జరిగాయని జనసంఘ్ సభ్యుడు డాక్టర్ బాయ్ మహవీర్ ఆరోపించారు

కేరళలో ఎన్నికలు న్యాయమైనరీతిలో జరిగాయనడంపట్ల సందేహాలున్నాయని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్.ఎన్.మిశ్రా అన్నారు.

నగరంలో మంచి నీటి కొరత నివారణకై కార్పొరేషన్ ఏర్పాట్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, ఏప్రిల్ 18

నగరంలో మంచినీటి సరఫరా కొరతను గురించిన ఫిర్యాదులను అందుకొని ఆలోపాలను సరిదిదటానికి కె మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ విభాగం ఒక అత్యవసర ధరాన్ని నియమించింది.

నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో నీటిని సరఫరా చేయటానికి కొన్ని బారిలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తూ మున్సిపల్ అదనపు కమిషనర్ ఉత్తర్వు చేశారు

ఈ అత్యవసర ధరానికి నగరంలోని ఏ ప్రాంతం వారైనా ఏ సమయంలో నైనా 72922 నంబరుకు టెలిఫోన్ చేయవచ్చు

సంపూర్ణ స్వరాజ్య సాధనకు పంచాయతీ రాజ్ వ్యవస్థలోమార్పులు

మంత్రి హయగ్రీవాచారిఅభిప్రాయం

కల్వకుర్తి, ఏప్రిల్ 18

సంపూర్ణ స్వరాజ్యసాధనకై పంచాయతీ రాజ్ వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికై యత్నిస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ టి హయగ్రీవాచారి పేర్కొంటారు

గ్రామ స్వరాజ్య వారోత్సవాల సందర్భంగా రమువతిపేట గ్రామంలో ఇటీవల ఏర్పాటయిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

నగరంలో వర్షం

సాయంత్రం 4-30గంటలకు కొద్దిగుంట వాతావరణంలోని వాడి, గ్రామీణ పరిశమల కమీషన్ కార్యాలయంలో "నటులు నటన" అనే అంశంపై ప్రజాశక్తి ఎక్సాబిషనను నటుడు డాక్టర్ చంద్రశేఖరి ఉపన్యసిస్తారు

హిమాయత్‌నగర్‌లోని తెలుగు అకాడమి హాలులో సాయంత్రం 5-15 గంటలకు శ్రీ జి విద్యాసాగర్ రచించిన కథల సంపుటి "కొత్త కాపురం" శ్రీ మునిమాణిక్యం నరసింహారావుకు అంకితమిస్తారు డాక్టర్ పి ఎస్ ఆర్ అప్పారావు అధ్యక్షత వహిస్తారు డాక్టర్ దివాకర్ల వేంకటావధాని పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు శ్రీ బోయిభీమన్న డాక్టర్ రమాపతిరావు డాక్టర్ వీరభద్రశాస్త్రి ప్రసంగిస్తారు

నక్రేకల్ సమితిలో హరిజన కాలనీలకై నిధులు మంజూరు

నక్రేకల్ ఏప్రిల్ 18

నల్గొండజిల్లా నక్రేకల్ సమితిలోని మంగళపల్లి శేతనపల్లి. చెరువుఅన్నారం, గార్లబాయిగూడెం మారూర్. బండపాలెం, కాలిగోరారం, గుర్జాల గ్రామాలకు చెందిన 262 మంది హరిజనులకు ఇళ్ళ నిర్మాణానికై ఒక్కొక్కరికి 1800 రూపాయలు మంజూరు చేసారు జీవితబీమా గృహనిర్మాణ పథకాల క్రింద ఈ రుణాలను మంజూరు చేసారు ఈ ఎనిమిదిందలో 7 గ్రామాలలో పనిని ప్రారంభించారు.

సమితి ప్రాంతంలోని మాదారం గ్రామానికి చెందిన 33 మంది హరిజనులకు ఇళ్ళ నిర్మాణానికై ఒక్కొక్కరికి 500 రూపాయల వంతున జిలావరితు బాకు మొత్తం 16500 రూపాయలు ఒక్కొక్కరికి 400 రూపాయల వంతున సమితి ఇతరపన మొత్తం 3200 రూపాయలు మంజూరు చేసారు వికాసుండా సాంఘిక సంక్షేమ శాఖవారు 3800 రూపాయలు మంజూరు చేయడంతో ఒక్కొక్క హరిజనునికి మంజూరు అయిన మొత్తం వేయి రూపాయలకు చేరుతుంది

ఇళ్ళనిర్మాణం త్వరలోనే పూర్తి అవుతుంది

150 సంవత్సరాలనుండి:
సంప్రదించండి
డాక్టర్ మాలిక్ ఆర్ ఎమ్ పి

లమ్ అన్ని పదములని బలహీనతలకు నమ్మకంగానువత్యేకంగాను నయంచేయగల నిపుణులు, వైద్యవృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి

సంప్రదించు వేళలు :
ఉ 9-00 నుండి 1-00 గంటలు
సా 5-00 నుండి 8-00 గంటలు
